# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.22/2019 తేది.05-08-2019

కామ్రేడ్,

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

బి.ఎస్.ఎన్.ఎల్.లో గుర్తింపు యూనియన్ కోసం తేది. 16-09-2019న ఎన్నికలు జరుగును. ఈ సందర్భముగా చాలా ప్రచారాలు జరుగుచున్నవి. (1) బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితి ఇలా ఉన్నప్పుడు ఎన్నికలు ఎందుకు? దీనిపై ఎందుకు ఇంత ఖర్చు చేయాలి ? (2) మూడవ పే రివిజన్ జరుగుతుందా? (3) వి.ఆర్.ఎస్., పదవీ విరమణ వయస్సు 58 సం॥లకు తగ్గింపు గురించి పరిస్థితి ఏమిటి ? (4) ఓటు ఎందుకు వేయాలి? ఇలా ఎన్నోప్రశ్నలు వస్తున్నాయి. కాదనడం లేదు, కానీ పై వాదనలు వినటానికి ఇంపుగా ఉంటాయి. బి.ఎస్.ఎన్.ఎల్.లో ప్రస్తుతం 18 యూనియన్లు ఉన్నాయి. కంపెనీ వ్యవస్థలో ఎన్నికలు తప్పక జరపాలి. డి.ఓ.టి. నుండి ప్రభుత్వ రంగ సంస్థగా మారిన తర్వాత ట్రైడ్ యూనియన్ యాక్టు ప్రకారం మరియు డిసెంబర్ 2012లో వచ్చిన న్యూ రికగ్నేషన్ రూల్స్ ప్రకారము 3 సంవత్సరములకు ఒక సారి ఎన్నికలు జరపాలి. దీనికి ముందు 2016లో ఎన్నికలు జరిగినాయి. మే 2019 నాటికి 3 సం॥లు నిండినవి. అప్పుడే ఎన్నికలు జరగాల్సి ఉండే కానీ, లోక సభ ఎన్నికల కారణంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజిమెంట్ కొంత ఆలస్యంగా ఎన్నికలు జరపాలని నిర్ణయించినది. ఇంతలో కొందరు మిత్రులు బి.ఎస్.ఎన్.ఎల్.లో ఎన్నికలు జరుపకుండా చేయడానికి గుర్తింపు యూనియన్లు ప్రయత్నిస్తున్నాయని చీఫ్ లేబర్ కమీషనర్ గారికి ఫిర్యాదు చేశారు. ఆ నేపథ్యంలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దీనికి ఖర్చు చాలా తక్కువగానే వుంటుంది. గుర్తింపు యూనియన్ ఉంటేనే 3వ పే రివిజన్‌పై ఒప్పందం చేసుకుంటారు. అందుకే ఎన్నికలు జరుగుట చాలా అవసరం. లేనిచో 18 యూనియన్లతో ఒప్పందం చేసుకొనుట సాధ్యమేనా? మీరే ఆలోచించండి. 2వ పే రివిజన్ కారణంగా 20 వేల మంది కార్మికులకు స్టాగ్నేషన్ వచ్చింది. అది పోవాలంటే 3 వ పే రివిజన్ తప్పక జరగాలి. దీన్ని జరిపించుటకు ఎన్.ఎఫ్.టి.ఇ. తమ వంతు బాధ్యత నెరవేరుస్తుందని గుర్తించాలి.

వి.ఆర్.ఎస్., రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట గురించి చాలా ప్రచారం జరుగుతున్నది. దీనిపై వాట్స్‌ప్ గ్రూపులలో ఎవ్వరికి తోచిన విధంగా వారు వ్రాయుట బాధాకరం. బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క రివైవల్ ప్లానులో అది ఒక అంశమని తెలుస్తోంది. శ్రీ అమిత్ షా గారి నేతృత్వంలో జరిగిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్ల సమావేశము వివరాలు ఇంకా తెలియరాలేదు. దానిపై చాలా రకాలుగా వార్తలు వస్తున్నాయి. ఈ సమావేశములో డాట్ సెక్రటరీ గారు బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితిపై అన్ని వివరాలు ఇచ్చారు. బి.ఎస్.ఎన్.ఎల్. రివైవల్ ప్లాను పేరుతో ఈ కంపెనీని మూసివేయాలని ఆలోచన కూడా ఉన్నదని తెలుస్తున్నది. ఎందుకంటే ప్రైవేట్ ఆపరేటర్లతో పోల్చుకుంటే మన కంపెనీలో స్టాఫ్ ఎక్కువగా ఉన్నారని అందరు అంటున్నారు. ఈ స్టాఫ్ ఇప్పుడు రిక్రూట్ అయిన వారు కారు. వీరు డి.ఓ.టి. నుండే కంటిన్యూగా పనిచేస్తూ వస్తున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన తర్వాత 20 నుండి 30 వేల వరకు కొత్త వారు చేరినారు. ఈ వాస్తవాలు చెప్పకుండా బి.ఎస్.ఎన్.ఎల్‌లో స్టాఫ్ ఎక్కువగా ఉన్నారని వారి జీతాలకు ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుందని ఎక్కువగా పత్రికలలో వార్తలు రకరకాలుగా వస్తున్నాయి. ఈ మధ్యలో ఒక పత్రిక ఇలా వ్రాసింది, కంపెనీని మూసి వేయాలంటే 90 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేసింది, మరి ఆదే పత్రికలో అది సాధ్యం కాదని వ్రాస్తూ, వి.ఆర్.ఎస్. రిటైర్‌మెంట్ వయస్సుతగ్గించుటపై వ్రాసింది. రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట కొంత కష్టమైన పని ఎందుకంటే తేది. 08-09-2000 సం॥లో ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంలో బి.ఎస్.ఎన్.ఎల్‌లో అబ్జర్బు అయిన వారికి రూల్ 37/ఎ క్రింద కన్‌సాల్‌డేటెడ్ ఫండ్ నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెన్షన్ ఇస్తున్నారు. కానీ వి.ఆర్.ఎస్. గూర్చి 50 సం॥ల పై ఉన్న వారికే ఇస్తే ఎంత ఖర్చు అవుతుంది? లేదా 55 సం॥లు పైబడిన వారికి ఇస్తే ఎంత ఖర్చు అవుతుందని పెద్ద చర్చగా మారింది. అంతే కానీ ఇది వాట్స్‌ప్ గ్రూప్ సమాచార ప్రకారం కాదని గుర్తించాలని కోరుచున్నాను.

ఓటు వేయడం మన హక్కు ఏదో వ్యక్తిగత లాభం జరుగుతుందంటే తప్పు, మన హక్కులను రక్షించుకోవాలంటే మరియు కంపెనీని కాపాడుట మన కర్తవ్యంగా భావించి ఓటు వేయాలని మనవి చేస్తున్నాను.

ఇప్పటి ప్రభుత్వమే 2000 సంవత్సరములో అధికారంలో ఉండేది. అప్పుడు ఏక పక్షంగా డి.ఒ.టి. నుండి బి.ఎస్.ఎన్.ఎల్.ను కార్పోరేషన్‌గా మార్చింది. అప్పుడు ఎన్.ఎఫ్.టి.ఇ., ఎఫ్.ఎన్.టి.ఓ., బి.టి.యు.యు.లు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. అది మీకు తెలుసు. సుప్రీం కోర్టులో కూడా కేసు వేశాము. అప్పుడు కోర్టు ఇలా తెలియజేసింది. కార్పోరేషన్‌గా మారుస్తే మీకేంటి నష్టం? అది విధాన నిర్ణయం అని తేల్చి చెప్పింది. దానికి అప్పుడు మన నాయకులు నష్టాలను వివరించగా అప్పటి ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి గారు (1) జాబ్ సెక్యూరిటీ (2) గవర్నమెంట్ పెన్షన్ మరియు (3) ఫైనాన్సిషల్ వయాబిలిటీపై నిర్ణయం తీసుకున్నారు. ఎన్.ఎఫ్.టి.ఇ. కార్మిక పక్షపాతిగానే పనిచేసింది. 2004 నుండి 2013 వరకు గుర్తింపులో లేకున్నా కార్మికుల సమస్యల పరిష్కరించుటలో వెనుకటడుగు వేయలేదు. 2వ వేజ్ అగ్రిమెంట్ 78,2 % ఐ.డి.ఎ. ప్రకారం జరగలేదు. ఖర్చుతో నిమిత్తం లేని డిజిగ్నేషన్లు రాలేదు. ఇలా చెప్పుతూ పోతే చాలా ఉన్నాయి, కానీ ఎన్.ఎఫ్.టి.ఇ. 2013 నుండి గుర్తింపు యూనియన్‌గా వుండి 78.2 % ఐ.డి.ఎ.ను తెచ్చింది, పెన్షన్‌పై వున్న ప్రమాదకరమైన రేషియో 60 40 ని ఉపసంహరించ చేసింది. 12 సం॥ల తర్వాత జె.టి.ఓ. పరీక్ష జరిపించింది. పి.ఎం., జె.ఇ., జె.ఎ.ఒ పరీక్షలు నిర్వహించుటకు చాలా ప్రయత్నాలు చేసి సఫలీకృతమైంది. అదే విధంగా పే-ఎరోషియన్‌పై చర్చించి ఒక ఇంక్రిమెంటును కూడా టి.టి.ఎ.లకు ఇప్పించగలిగింది. ఎన్.ఇ.-1, నుండి ఎన్.ఇ.12 స్కేళ్ళలో ఉన్న వారికి కొత్త డిజిగ్నేషన్లు ఇప్పించుట జరిగింది. 2016 సంవత్సరంలో ఆగిపోయి ఉన్న బోనస్‌ను కూడా ఇప్పించుట జరిగింది, అదే విధంగా కారుణ్య నియామకాలపై చాలా చర్యలు చేపట్టింది. ఈ విధంగా కార్మిక హక్కుల కోసం నిర్విరామంగా కృషి చేసింది. ఇది మీకు తెలుసు.

3వ పే రివిజనల్‌పై చర్చలు జరిగిన తర్వాత స్కేళ్ళపై ప్రతిష్టంభన తొలగింది. కానీ అప్పుడున్న పరిస్థితులలో డి.ఒ.టి. బి.ఎస్.ఎన్.ఎల్.లో నాన్ ఎగ్జిక్యూటీల వేజ్ రివిజన్‌పై ఒప్పందం చేయకూడదని చెప్పింది. దాని వల్లనే అది ఆగింది. ఈ సమస్యను మర్చిపోలేదు.

గ్రూపు ఆఫ్ మినిస్టర్ల సమావేశములో జరిగిన వివరాలు ఇప్పుడిప్పుడే కొన్ని తెలుస్తున్నాయి. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.లో 1,65,000 కార్మికులు ఉన్నారు. వారిని 6 నెలల లోపు 30 వేలకు తగ్గించాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది. ఇది క్యాబినేట్ అప్రూవల్ తర్వాతనే తెలుస్తుంది. మరియు ప్రతి సంవత్సరం 35 వేల కోట్ల ఆదాయము వచ్చేట్లు చూడాలని కూడా అధికారులకు తెలియజేసినట్లు వార్తలు వచ్చినవి. ఇందులో నిజమెంత ఉన్నదో తెలియదు. ఎందుకంటే కేంద్ర యూనియన్ నాయకులతో అధికారులు మరియు గౌరవనీయ మంత్రి వర్యులు ఇప్పటి వరకు చర్చించలేదు, వివరించలేదు. ప్రస్తుతం కంపెనీ బ్యాంక్ నుండి లోన్ తీసుకోవాలంటే ఇబ్బందులు కల్పిస్తూ, జీతభత్యాలు ఇవ్వడానికి ఇబ్బంది ఉందని తెలియజేస్తున్నారు. కానీ ప్రైవేట్ కంపెనీలకు బ్యాంకు నుండి కోట్లాది రూపాయలు అప్పుగా ఇప్పిస్తున్నారు. దీని అంతర్గతం మీరు గ్రహించాలి. ఈ 19 సం॥లలో ప్రభుత్వం ముందు ఒప్పందం చేసుకున్న దాని ప్రకారం ఒక్క రూపాయి కూడా మద్ధత్తుగా ఇవ్వలేదు.

కావున పై సమస్యలను పరిష్కరించుకొనుటకు ఎన్.ఎఫ్.టి.ఇ.ని బలోపేతం చేయడానికి బ్యాలెట్ పేపర్‌లోని సీరియల్ నెం. 15 పై ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము. అందుకే తేది. 16-09-2019న ఓటు వేసి ఇటు కంపెనీని కాపాడుకుంటూ మరియు మన 3వ వేజ్ రివిజన్‌ను తెచ్చుకుందాం. దానికి మీరందరూ సహకరిస్తారని మనవి చేస్తున్నాము.

*ఉద్యమాభివందనములతో...*

NFTE

ఎ.రాజమౌళి

(ఎ.రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**సీరియల్ నెం. 15 కే మీ అమూల్యమైన ఓటు**

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**